ప్రజాశక్తి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విద్యార్థుల ఆరోగ్యం పట్టదా ?

- ఎయు డిస్పెన్సరీలో వైద్యులు, సౌకర్యాలు కరువు
- తీవ్ర అస్వస్థతతో బిఎడ్ స్టూడెంట్ మృతి
- వర్సిటీ అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేకపోవడంతోనేనంటున్న విద్యార్థులు
- విసి రాజీనామా చేయాలని డిమాండ్

కనీస సదుపాయాలు కరువైన ఎయు హెల్త్ సెంటర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలుగాంచి, శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న ఆంధ్రా యూనివర్సిటీలో నేడు విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా కరువైంది. ఎయు డిస్పెన్సరీలో చాలా కాలంగా వైద్యులు, కనీస సదుపాయాలు లేకున్నా ప్రభుత్వం, ఎయు యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో విద్యార్థులు ఆరోగ్య సమస్యలతో నిత్యం సతమతమవుతున్నారు. గురువారం ఓ విద్యార్థి తీవ్ర అస్వస్థతకు గురై సకాలంలో వైద్యం అందక మృతిచెందిన ఘటన వర్సిటీ అధికారుల నిర్లక్ష్యాన్ని పట్టిచూపింది.

ఎయులో బిఎడ్ రెండో సంవత్సరం చదువుతున్న విజయమూరి వెంకట సాయి మణికంఠ (25) గురువారం ఉదయం శాతవాహన హాస్టల్‌లో తీవ్ర అస్వస్థతకు గురై బాత్రూంలో కుప్ప కూలిపోయాడు. తోటి విద్యార్థులు స్పందించి వర్సిటీ అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అది రాగానే ఎక్కించారు. 'ఆ సమయంలో వెంకట సాయి మణికంఠ తనకు ఊపిరి అందడం లేదని చెప్పాడు. అంబులెన్స్‌లో చూస్తే ఆక్సిజన్ లేదు' అని ఎయు విద్యార్థులు చెబుతున్నారు. తీరా ఎయు డిస్పెన్సరీకి తీసుకెళ్లగా అక్కడా కనీస సౌకర్యాలు కరువయ్యాయి. తుదకు కెజిహెచ్‌కు ఆ విద్యార్థిని తరలించారు. ఇలా వైద్యం అందించడంలో జరిగిన జాప్యం వల్ల కెజిహెచ్‌కు తరలించేసరికే అతడు చనిపోయాడు.

ప్రస్తుత డిస్పెన్సరీ పరిస్థితేంటి ?

ఎయు డిస్పెన్సరీలో ఒకే ఒక వైద్యుడు కొన్నేళ్ల క్రితం వరకూ వైద్య సేవలు అందించాడు. అతడు మిగతా 2లో..

వెంకటసాయి మణికంఠకు నివాళి అర్పిస్తూ కొవ్వొత్తులు వెలిగిస్తున్న విద్యార్థులు

జోనల్ పునర్వ్యవస్థీకరణపై సమీక్ష

కొత్త జోన్ల వివరాలు వెల్లడి

సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి పరిధిలోని ప్రస్తుత జోన్ల పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో జివిఎంసి విభాగాధిపతులతో జోనల్ పునర్వ్యవస్థీకరణ కార్యాచరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 8 జోన్లను 10 జోన్లుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఆ వివరాలను ఆయన వివరించారు. నూతనంగా ఏర్పడిన జోన్లకు కావలసిన కార్యాలయాలకు అవసరమయ్యే ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు అందుకు తగిన అధికారులను, సిబ్బందిని కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

జివిఎంసి కొత్త జోన్ల వివరాలు

భీమునిపట్నం జోన్ : వార్డులు 1, 2, 3, 4

మధురవాడ జోన్ : వార్డులు 5, 6, 7, 8, 98

ఈస్ట్ జోన్ : వార్డులు 9, 10, 11, 12, 13, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 28

నార్త్ జోన్ : వార్డులు 14, 24, 25, 26, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 53, 54, 55

సౌత్ జోన్ : వార్డులు 27, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 41

వెస్ట్ జోన్ : వార్డులు 40, 52, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 89, 90, 91, 92

పెందుర్తి జోన్ : వార్డులు: 88, 93, 94, 95, 96, 97

గాజువాక జోన్ : 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 86, 87

అగనంపూడి జోన్ : 77, 78, 79, 85

అనకాపల్లి జోన్ : వార్డులు 80, 81, 82, 83, 84

కెజిహెచ్‌లో సిబిఐ సోదాలు

వార్త మెయిన్‌లో..

మత్స్యకారుల పోరాటం ఉధృతం

వార్త 8లో..

ఎసిబికి చిక్కిన సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్

వార్త 3లో..

పెదగంట్యాడలో పాదయాత్ర నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

అదానీ సిమెంట్ అనుమతులు రద్దుచేయండి

పలుచోట్ల సిపిఎం ఆధ్వర్యాన పాదయాత్రలు వార్తలు 4లో..

పేదల బడ్డీల తొలగింపు దారుణం

- కమిషనర్‌కు ఆచార్య కెఎస్.చలం లేఖ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో పేదల బడ్డీల తొలగింపు చర్యలను ఖండిస్తూ జివిఎంసి కమిషనర్‌కు ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక తరుపున వేదిక వ్యవస్థాపక కన్వీనర్, యుపిఎస్‌సి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ కెఎస్.చలం లేఖ రాశారు. ఆ వివరాలను గురువారం మీడియాకు వివరించారు. పేదలకు చెందిన బడ్డీల తొలగించడం పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. యుసిడి ప్రాజెక్ట్ ద్వారా పేదలకు న్యాయం చెయ్యాలని కోరారు.

అధికారులను సస్పెండ్ చేయాలి

విశాఖ కలెక్టరేట్ : బడ్డీలను తొలగిస్తూ వేలాదిమంది వీధి విక్రయదారుల జీవనోపాధిని ధ్వంసం చేసిన ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలని ఐఎఫ్‌టియు విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యాన గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడారు.

మాట్లాడుతున్న ఎంపి శ్రీభరత్

ట్రాఫిక్ చిక్కులకు చెక్ పెడదాం

సాంకేతికత సాయంతో ముందుకెళ్లండి : ఎంపీ శ్రీభరత్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇటు పర్యాటకంగా, అటు ఆర్థికంగా దినదిన ప్రవర్ధమానంగా ఎదుగుతున్న విశాఖ మహా నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ సులభమైన పద్ధతుల ద్వారా సాగాలని, ప్రజల రాకపోకలు, ప్రయాణాలు ప్రశాంత వాతావరణంలో ఉండాలని, దీనికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన పరిష్కారం కనుగొనాల్సి ఉందని విశాఖ ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అనుసరించినట్లయితే చాలా వరకు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, నిర్వహణ కూడా సులభతరమవుతుందని అభిప్రాయపడ్డారు. విశాఖలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ, నిబంధనల ఉల్లంఘన, అపరాధ రుసుం విధింపు, వసూళ్ల, మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

విద్యార్థుల ఆరోగ్యం పట్టదా ?

మూడేళ్ల క్రితం రిటైర్ అయ్యాడు. అతడి సర్వీసును పొడిగించి అధికారులు కొనసాగిస్తున్నారు. అతడూ కొద్దికాలంగా ఈ డిస్పెన్సరీకి రావడం మానేసినట్టు తెలుస్తోంది. ఈ డిస్పెన్సరీలో సాధారణ రోగాలకు కూడా మందులు అందుబాటులో ఉండటం లేదని విద్యార్థులు చెబుతున్నారు. అత్యవసర వైద్య సదుపాయం కోసం ఎవరైనా వస్తే వారిని కెజిహెచ్‌కు ఇక్కడి సిబ్బంది రిఫర్ చేస్తున్నారు. ఈ విషయమై విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు అందించినప్పటికీ స్పందన కరువైంది. ఎయు యాజమాన్యం నిర్లక్ష్యం ఫలితంగా గురువారం ఓ నిండు ప్రాణం బలైంది.

విసి నిలదీత

తమ సహచరుడు మృతిచెందడంతో ఎయు విద్యార్థులు గురువారం ఆగ్రహించారు. వర్సిటీ గేటు ఎదుట ఉదయం నుంచి రాత్రి వరకూ ఆందోళన కొనసాగించారు. విసి ఛాంబర్‌లోకి దూసుకెళ్లారు. రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విసి రాజశేఖర్ వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి, ఒకటి రెండు రోజుల్లో ఇంటర్వ్యూ ద్వారా నూతన డాక్టర్‌ను నియమిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. వైద్యం అందక మృతిచెందిన సాయి మణికంఠకు నివాళి అర్పిస్తూ పలువురు విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించారు. ఆ విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ట్రాఫిక్ చిక్కులకు చెక్ పెడదాం

ప్రజల పరివర్తన తదితర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం జివిఎంసి అధికారులు, వివిధ సాంకేతిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై ఆయన అభిప్రాయాలను వెల్లడించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీలు పలు అంశాలపై వారి అభిప్రాయాలను వెల్లడిస్తూ, సూచనలు అందజేశారు. ఈ క్రమంలో బృహస్పతి, అవిరోస్, ఆర్కాడిస్, నయన్ సాంకేతిక సంస్థల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు చేశారు. హైదరాబాద్, బెంగళూరు, ఇండోర్, లక్నో, ఢిల్లీ ఇతర నగరాల్లో అవలంబిస్తున్న సాంకేతిక విధానాల గురించి తెలియజేశారు. సాంకేతిక సహాయంతో ఏ విధంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వచ్చునన్నది తెలియజేశారు. నగరంలో ఎయిర్ పోర్టు రోడ్డు, ఆర్‌కె బీచ్, బిర్లా జంక్షన్, పంజాబీ హోటల్, ఆర్ అండ్ బి జంక్షన్లలో సేకరించిన నమూనాలను ప్రదర్శించారు.

అక్టోబర్ చివరి నాటికి టెండర్ల ప్రక్రియ

అక్టోబర్ తొలి వారంలో జివిఎంసి నుంచి ఆర్‌ఎఫ్‌పి.(రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్) సిద్ధం చేయాలని, వాటిని సాంకేతిక సంస్థలకు పంపించాలని ఎంపీ శ్రీభరత్ సూచించారు. ఆ నెల చివరి నాటికి టెండర్లను పిలవాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు.

ఇసి వైఖరిపై కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దొంగ ఓట్లు తొలగించడంలో ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు అన్యాయంగా ఉందని, నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని, తన విధానాన్ని మార్చుకోవాలని కాంగ్రెస్ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి కెవి.సూర్యనారాయణ అన్నారు. ఇసి తీరుపై జివిఎంసి 29, 30, 36, 37 వార్డుల్లో గురువారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్య అతిథిగా పార్టీ ఎపి స్టేట్ చైర్మన్ జివివిఎస్.కమలాకర్ హాజరయ్యారు. కస్తూరి వెంకటరావు, బాషా, సత్యనారాయణ, కాకర అప్పారావు, ఈశ్వరరావు, ప్రసాద్, చెన్నా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : బాల్య వివాహాలతో అనేక అనర్థాలు సంభవిస్తాయని జివిఎంసి 39వ వార్డు చిలకపేట సచివాలయంలో గురువారం 'బాల్య వివాహాల నివారణ' అంశంపై నిర్వహించిన సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. సమావేశంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వాసవ్య మహిళా మండలి కుషాల్ మెటర్నిటీ మెంటల్ హెల్త్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాక్‌థాన్‌లో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది

సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యాన విజిలెన్స్ వాక్‌థాన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (విశాఖపట్నం) ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యాన గురువారం విజిలెన్స్ అవేర్‌నెస్ వాక్‌థాన్ నిర్వహించారు. స్వచ్ఛోత్సవ్ 2025లో భాగంగా ఆర్‌కె.బీచ్ వద్ద సముద్రతీర శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాంతీయ ప్రధాన అధికారి ఎవి.రమణ మూర్తి మాట్లాడుతూ జాగ్రత్త, శుభ్రత సమాజ సమగ్ర అభివృద్ధికి తప్పనిసరని అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిఇపిడిసిఎల్‌తో

ఫ్లూయెంట్‌గ్రిడ్, సిసిఎఫ్ ఎంఒయు

ఒప్పంద పత్రాలతో సంస్థల ప్రతినిధులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విద్యుత్ రంగంలో ఆధునీకరణ, ఎనర్జీ ట్రాన్సిషన్ వేగవంతం దిశగా ఎపిఇపిడిసిఎల్ అడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ కింద ఫ్లూయెంట్‌గ్రిడ్, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంస్థలు ఎపిఇపిడిసిఎల్‌తో గురువారం అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ ఎలక్ట్రాన్ వైబ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టనుంది. ఇందులో ఇపిడిసిఎల్ ముఖ్య భాగస్వామిగా వ్యవహరించనుంది. విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్ ఆధునీకరణ, డీకార్బనైజేషన్ లక్ష్యంగా కొత్త స్టార్టప్‌లను గుర్తించడం, ప్రోత్సహించడం చేపడుతుంది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో ఏర్పాటు చేయనున్న స్మార్ట్ గ్రిడ్ ల్యాబ్‌లో సూక్ష్మ ఆధారిత పరిష్కారాలను పరీక్షించి, మెరుగులు దిద్దుతుంది. యూనిజా గ్రయిల్ వంటి అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల సహాయంతో నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, సంయుక్త పరిశోధన పత్రాల ప్రచురణకు తోడ్పడుతుంది. అదేవిధంగా విశాఖపట్నం ఎనర్జీ సమ్మిట్ వంటి ప్రతిష్టాత్మక ఈవెంట్లను నిర్వహిస్తూ, పరిశ్రమల అధినేతలు, స్టార్టప్‌లు, నిపుణుల ప్యానెల్ చర్చలు, ఉద్యోగ, నైపుణ్య మేళాలు ఏర్పాటు చేస్తుంది. ఫ్లూయెంట్‌గ్రిడ్ ఎంఒయులో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో స్మార్ట్ గ్రిడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా స్థాపించనుంది. కృత్రిమ మేధస్సు ఆధారిత యాక్టిలిజెన్స్ గ్రిడ్ మోడరనైజేషన్ ప్లాట్‌ఫామ్‌ను వినియోగించి అంచనాలు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు నిర్వహణ, డిస్ట్రిబ్యూటెడ్ ఎనర్జీ రిసోర్స్ మేనేజ్మెంట్, రియల్‌టైమ్ డేటా యాక్సెస్‌కు ఎఐ అసిస్టెంట్ వంటి వినూత్న పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. విపత్తు నిర్వహణలో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల గుర్తింపు, వాటికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను పటిష్టపరిచేందుకు సూచనలు అందిస్తుంది. ఈ సందర్భంగా ఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృధ్వీతేజ్ ఇమ్మడి మాట్లాడుతూ ఈ భాగస్వామ్య ఒప్పందాలు ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన రంగంలో, ఎనర్జీ ట్రాన్సిషన్‌లో జాతీయ స్థాయిలో ప్రముఖ పాత్ర పోషించేందుకు తోడ్పడతాయని తెలిపారు.

రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

అల్లూరి విజ్ఞాన కేంద్రంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : డాబాగార్డెన్స్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ప్రతినెలా జరిగే మెడికల్ క్యాంపులో భాగంగా గురువారమూ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రం మెడికల్ విభాగం ఆర్గనైజర్ చంద్రమౌళి మాట్లాడుతూ నేడు దీర్ఘకాల వ్యాధులు విపరీతంగా ప్రబలుతున్నాయని, ముఖ్యంగా కేన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం వంటివి సర్వ సాధారణమయ్యాయని అన్నారు. ఈ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యమన్నారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం మెడికల్ విభాగం ప్రతినెలా మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇక్కడ అందించే సేవలను వివరించారు. దీంతోపాటు ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకూ సీనియర్ డాక్టర్ శ్రీనివాస్‌చే ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ వైద్యులు లక్ష్మీ, జయ, ఆర్గనైజర్ కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు అప్పన్న, కళాధర్, వెంకటేష్ హాజరయ్యారు.

జిఎస్‌టి సంస్కరణలపై అవగాహన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిఎస్‌టి సంస్కరణలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని, మారిన ధరలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సూచించారు. గురువారం డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులతో కలెక్టరేట్ విసి హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతు బజార్లు, రేషన్ దుకాణాలు, ఆర్టీసీ, ఆర్టీవో, ఎపిఇపిడిసిఎల్, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థల పరిధిలో చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. సభ్యుల నుంచి, అధికారుల నుంచి వివిధ అంశాలపై సలహాలు, సూచనలు స్వీకరించి పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గాజువాక
I.P. 9/2023

Between: Smt. SagiJagadeeswari, ... Petitioner
And: Alamanda Lakshmi & 48 Others ... Respondent

1. Smt. A. Lakshim, W/o A.Yerrayya, House wife, Hindu, Aged about 40 years, Residing at Door No: 70-1-21/A, Yeduravanipalem, Near SanthoshiMatha Temple, Pedagantyada, BHPV, Visakhapatnam-530012.
2. Smt. D. Venkata Ramanamma, W/o. SankarRao, House wife, Hindu, Aged about 53 years, Residing at Door No. 69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012, Cell No: 9000548542.
3. Smt. N.Venkata Lakshmi, W/o. Nooka Reddy, House wife, Hindu, Aged about 55 years, Residing at D.No.69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
4. Smt. N.Jaya Sree, W/o. Venkatesh, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No.69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
5. Smt. P. Kumari, W/o. Chanti, House wife, Hindu, Aged about 30 years, Residing at D.No. 69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
6. Smt. S.Mangamma, W/o. NarasingaRao, House wife, Hindu, Aged about 55 years, Residing at D.No.69-1-25/AS, Mulagada, Mindi Post, Visakhapatnam-530012, Cell No: 83282 96492
7. Smt. G.Ramanamma, W/o. Ramanayya, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No. 69-1-25/AS, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
8. Smt. K.Lakshmi, W/o. Ramarao, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No.69-1-26/2, Mulagada, Mindi Post, Visakhapatnam-530012, Cell No: 8897595785
9. Smt. A.Santhi, W/o. A.V.Apparao, House wife, Hindu, Aged about 32 years, Residing at D.No.23-25-7, Pydimanbha Colony, Gajuwaka, Visakhapatnam-530012, Cell No: 8919879632
10. Smt. Y. Ramanamma, W/o. Raju, House wife, Hindu, Aged about 50 years, Residing at D.No.70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
11. Smt. K. Eswaramma, W/o. Tata Babu, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No.70-1-24/5/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam -530012.
12. Smt. B.VenkataBhavani, W/o. VenkataRao, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No.70-1-27/1, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
13. Smt. Adi, W/o. Apparao, Hindu, House wife, Aged about 40 years, Residing at D.No. 69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
14. Smt. Kondamma, W/o. late Krishna Rao, House wife, Hindu, Aged about 50 years, Residing at D.No.69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
15. Smt. Appalamma, W/o. Srinivasrao, House wife, Hindu, Aged about 60 years, Residing at D.No. 69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
16. Smt. N.Aruna, W/o. Srinu, Hindu, Valentry, Aged about 33 years, Residing at D.No.69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
17. Smt. Pydamma, W/o. late Govind, House wife, Hindu, Aged about 60 years, Residing at D.No.69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
18. Smt. Sannamma, W/o. late Raju, House wife, Hindu, Aged about 40 years, R/at D.No.69-1-25/AS, Mulagada, Mindi Post, Visakhapatnam-530012, Cell No: 83282 96492
19. Smt. Govindamma, W/o. Chinna Reddy, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No. 69-1-25/AS, Mulagada, Mindi Post, Visakhapatnam-530012, Cell No: 83282 96492
20. Smt. Devi, W/o. Raju, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No. 69-1-25/AS, Mulagada, Mindi Post, Visakhapatnam-530012, Cell No: 83282 96492
21. Smt. Ammaji, W/o. Venkata Kumar, House wife, Hindu, Aged about 60 years, R/at D.No. 69-1-26/2, Mulagada, Mindi Post, Visakhapatnam-530012, Cell No: 8897595785
22. Smt. Lakshmibai, W/o. SanyasiRao, House wife, Hindu, Aged about 55 years, R/at D.No.69-1-26/2, Mulagada, Mindi Post, Visakhapatnam-530012, Cell No: 8897595785
23. Smt. K.SanthoshiKumari, W/o. Satyanarayana, House wife, Hindu, Aged about 30 years, R/at D.No. 70-1-28/1, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
24. Smt. S.Krishna Kumari, W/o. SatyaRao, House wife, Hindu, Aged about 30 years, Residing at D.No. 70-1-11/1, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
25. Smt. P.Govindamma (Madhavi), W/o. Simhachalam Naidu, House wife, Hindu, Aged about 30 years, R/at D.No. 70-1-13/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
26. Smt. Rajamma, W/o. Appalanaidu, House wife, Hindu, Aged about 45 years, R/at D.No.70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
27. Smt. Anasurya, W/o. Vasu, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No.70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
28. Smt. Rama, W/o. Apparao, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No. 70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
29. Smt. Saliyamma, W/o. Srinu, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No. 70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
30. Smt. P. Rama, W/o. P. Apparao, House wife, Hindu, Aged about 33 years, Residing at D.No. 70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
31. Smt. C.Bharathi, W/o. Yesu, House wife, Hindu, Aged about 30 years, Residing at D.No.70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
32. Smt. Satyavathi, W/o. Raju, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No. 70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
33. Smt. Raju, W/o. Kumar, House wife, Hindu, Aged about 45 years, Residing at D.No. 70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
34. Smt. Mani, W/o. Govinda Naidu, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No. 70-1-20/C, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
35. Smt. G.Surya Kumari, W/o. DemuduNaidu, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No. 70-1-24/5/3A, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
36. Smt. A.Rupavathi, W/o. Srinivas, House wife, Hindu, Aged about 60 years, Residing at D.No.70-1-21/C/3, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
37. Sri. R.Vishnu BhaskaraRao, S/o. Late Venkata Surya NaranayanaRao, HPCL Retired Employee, Aged 62 years, Residing at D.No. 53-29-4/2, KRM Colony, Maddilipalem, Visakhapatnam-530013, Cell No.7382626849
38. Smt. N.Kaleswari, W/o. Eswara Reddy, House wife, Hindu, Aged about 55 years, Residing at D.No.69-1-28/A, Mulagada, Mindi Post, Visakhapatnam-530012.
39. Smt. M.Parvathi, W/o. MeddiKatamayya, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No. 70-1-12/5, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
40. Smt. K.Anasurya, W/o. SankarRao, House wife, Hindu, Aged about 40 years, Residing at D.No.70-1-24/5/2, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
41. Smt. K.Bhavani, W/o. Ramesh, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No. 70-1-24/5/4, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
42. Smt. D.Satyavathi, W/o. Pentayya, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No.70-1-24/5/8, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
43. Smt. G.Dhanalakshmi, W/o. Nageswararao, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No.70-1-24/5/3, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
44. Smt. N.Lakshmi, W/o. Nageswararao, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No.70-1-29, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
45. Smt. R.Rama, W/o. Ramu, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No.70-1-28, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
46. Smt. K.Santhi, W/o. Satibabu, House wife, Hindu, Aged about 35 years, Residing at D.No. 70-1-11/2, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
47. Smt. T.Venkata Lakshmi, W/o. Satyanarayana, House wife, Hindu, Aged about 50 years, Residing at D.No.70-1-65, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.
48. Sri. T.Tatarao, S/o. Gopalarao, Private Employee, Hindu, Aged about 40 years, Residing at D.No. 70-1-12/5, Yeduruvanipalem, Mindi Post, Visakhapatnam-530012.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయటం ఏమనగా నా క్లయింట్ శ్రీమతి సాగి జగదీశ్వరి కోర్టు నందు దివాళి పిటీషన్ (IP) దాఖలు చేసియున్నారు. జనయెవ్వరికి ఎటువంటి అభ్యంతరాలు ఉన్నయెడల **తేది: 16-10-2025 ఉదయం 10-30ని॥ల** నుండి పై కోర్టునందు మీరు స్వయంగా గాని, లాయరుద్వారా గాని హాజరుకావలెను. లేనియెడల జనయెవ్వరికి ఎలాంటి ఆక్షేపణలేదని పరిగణించబడును.

వీర శ్రీను, న్యాయవాది, విశాఖపట్నం.
సెల్ నెంబర్లు : **94406 62358, 8919489241**

కొనసాగిన చిల్లర వర్తకుల ధర్నాలు

మధురవాడ జోనల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న చిరు వ్యాపారులు

ప్రజాశక్తి- యంత్రాంగం

తోపుడు బండ్ల కార్మికులు, చిల్లర వర్తకులపై దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యాన పలుచోట్ల గురువారమూ ధర్నాలు జరిగాయి.

విశాఖపట్నం : జివిఎంసి జోన్-5 కార్యాలయంలో వద్ద సిఐటియు ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. తొలగింపులు ఆపాలని, ఎక్కడి వారిని అక్కడే వ్యాపారం చేసుకోనివ్వాలని కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. దీనిపై జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, తోపుడు బండ్లను తొలగించడంలేదని, పర్మినెంట్ నిర్మాణాలుంటే తొలగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ సెక్రటరీ ఒ.అప్పారావు, తోపుడుబండ్ల సంఘం జోన్ సెక్రటరీ పి.మూర్తి, సిఐటియు నాయకులు జి.శ్రీనివాసరావు, ఎల్లాజీ, ఎన్.చిరంజీవిరావు, ఆర్.నంద, పి.పూర్ణ, ప్రసాదు, శ్రీనివాస్, బషీర్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

భీమిలి జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న చిరు వ్యాపారులు

భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయం ఎదుట సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన చిరువ్యాపారులు మహా ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ కమిటీ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ, జివిఎంసి అధికారుల వైఖరి వల్ల రోడ్డున పడిన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జోనల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నీలాతి రాము, బాధితులు దువ్వి నరసింగరావు, ప్రసాద్, పిల్లా కనకరాజు, ఇంటి రాంబాబు, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు

స్థానిక గంట స్తంభం నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్డు పక్కన ఏళ్ల తరబడి చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న తమకు ప్రత్యామ్నాయంగా స్థలం చూపాలని కోరుతూ స్థానిక చిరు వ్యాపారులు జోనల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడుకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో చిరు వ్యాపారులు గోవిందరావు, రమణ, కుమార్ ఉన్నారు

గోపాలపట్నం : గోపాలపట్నం సిఐటియు ఆఫీసు నుండి నిరసన ప్రదర్శన చేపట్టారు. నూకాలమ్మ గుడి, గోపాలపట్నం పెట్రోల్ బంక్, రైతు బజార్, వెంకటాపురం జంక్షన్ మీదగా ప్రదర్శన సాగింది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది తోపుడు బళ్ల కార్మికులు, చిల్లర వర్తకులు, పి.అనసూయ, జి.మురళీకృష్ణ. బి.జగదీష్, ఎస్.శంకరరావు. పాల్గొన్నారు.

మధురవాడ/కొమ్మాది : మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళన కొనసాగించారు. పెద్దఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు నాయకులు డి.అప్పలరాజు, పి.రాజుకుమార్ మాట్లాడుతూ, కమిషనర్ హామీ మేరకు చిరు వర్తకుల ఉపాధిని కాపాడాలని కోరారు. అనంతరం పోలీసులు వచ్చి జోనల్ కమిషనర్‌తో చర్చించారు. జోనల్‌కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బంది లేకుండా తోపుడు బళ్లపై వ్యాపారం చేసుకోవచ్చని తెలిపారు. హాకర్ జోన్లు అందరికీ ఏర్పాటుచేస్తామని అప్పుడు ఆ జోన్లకు వెళ్లాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. బడ్డీలు ఏర్పాటు చేస్తే వెంటనే తొలగిస్తామని హెచ్చరించారు. తోపుడుబండ్లను రోడ్లపై ఉంచకుండా అమ్మకాలు పూర్తయిన తర్వాత ఎవరి బండి వారు తీసుకెళ్లాలని తెలిపారు. దసరా పండగ వరకు తొలగింపులు చేయడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆదినారాయణ, ఈ.రాంబాబు, కె.సురేష్, పి.వరలక్ష్మి పాల్గొన్నారు.

గోపాలపట్నంలో తోపుడు బండ్ల కార్మికుల నిరసన ప్రదర్శన

పని గంటల పెంపుతో కార్మికులకు ద్రోహం

ప్రజాశక్తి-మధురవాడ : కార్మికులకు పని గంటలు పెంచుతూ రాష్ట్ర శాసనసభ, శాసనమండలిలో తీర్మానం చేయడం కార్మిక వర్గానికి ద్రోహం తలపెట్టడమేనని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎం మన్మధరావు తీవ్రంగా ఖండించారు. జివిఎంసి మధురవాడ జోనల్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద ముఠా కార్మికులు గురువారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ, 135 సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని ఇప్పుడు పెంచడం అన్యాయమన్నారు. కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ యజమానులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించడం అత్యంత దుర్మార్గమన్నారు. పని గంటల పెంపును ఉపసంహరించాలని డిమాండ్‌చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎం.పైడిరాజు, వి.సత్యనారాయణ, ఎం.బంగారయ్య, టి.అప్పలరాజు, చిన్నరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 282 / 2023లో

__బిట్వీన్:__
తలారి ఈశ్వరరావు . . . వాది
__మరియు:__
మొల్లేటి నూకరత్నం ..... ప్రతివాది
__టు:__
1. మొల్లేటి నూకరత్నం, W/o.లేటు రాంబాబు, డోర్ నెం. 14-26/2, లింగాల కోలని, పాయకరావుపేట గ్రామం మరియు మండలం, (పూర్వ విశాఖపట్నం జిల్లా) ప్రస్తుతం అనకాపల్లి జిల్లా.

యీ నెంబరు అమలు వాది పేరున మీరు తే: 04-01-2016 దిన మీరు వ్రాయించి యిచ్చిన అస్వాదీన తనఖా బాకీ తాలూకా అసలు వృద్ధులు రూ. 19,79,400=00 (అక్షరములా పందొమ్మిది లక్షల డబై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయిలు) కును దావా ఖర్చులు దర్మిలా వడ్డి రాబట్టే నిమిత్తం వాది, పై నెంబరున దావా మీపై దాఖలు చేసియున్నారు. అందు విషయమై మీకు ఎట్టి ఆక్షేపణలు యున్నాను, __**తేది. 09-10-2025 దికి ఉదయం 10-30 గంటలకు**__ పై కోర్టు వారి యెదుట హాజరై మనవి చేసుకోవలెను. లేనియడల మీ పరోక్షమందు ఎక్స్ పార్ట్ ఆర్డర్ జారీ కాబడునని యిందుమూలంగా మీకు తెలియపర్చుడమైనది.

కామిరెడ్డి సత్యనారాయణ
వాది తరుపు అడ్వకేటు,
నర్సీపట్నం.
నర్సీపట్నం
తే:23-09-2025 సెల్: 7396732803

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
T.O.P. 41/2024

Between:
Prema Vasudeva Rao,
Rep. by his GPA Holder
Lakkavarapukota Venkata Rao
...Petitioner
__**And:**__
Varma and Company, Rep. by its Managing Partner Sagi Venkata Lakshmi Narasimha Raju & 3 others
...Respondents

__**NOTICE**__

To,
__**R-4:**__ **Sri Namburi Sundara Rama Raju,** S/o. Late Suryanarayana Raju, Hindu, aged about 75 years, R/at Pothumarru Village, Kalidindi Mandal, Eluru District., and also Presently R/at Muralinagar, Visakhapatnam.

Please take notice that the above named petitioner has instituted the above petition against you and the matter stands posted to **08-10-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **08-10-2025** at **10:30 A.M** in the above Hon'ble Court, failing which the petition will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
B. JAGADEESWARA RAO,
Advocate
Visakhapatnam,
Cell: 94405 78338

ఎసిబికి చిక్కిన సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్

అవినీతికి నిరోధ అధికారులకు పట్టుబడిన సత్యనారాయణ, నాగేష్

ప్రజాశక్తి -ములగాడ : ములగాడ తహశీల్దారు కార్యాలయంలోని పనిచేస్తున్న మండల సర్వేయర్ రంగోలి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కర్రి నగేష్ లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డారు. విశాఖపట్నానికి చెందిన బొడ్డేపల్లి రవితేజ తన ఇంటికి సంబంధించి సర్వే నెంబరు తప్పుగా ఉందని సర్వేచేసి సరైన రిపోర్టును ఇవ్వాలని ములగాడ తహశీల్దారు కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. సర్వే చేసి సర్టిఫికేట్ ఇవ్వడానికి, ఎండార్స్ మెంట్ సర్టిఫికెట్‌ను ప్రాసెస్ చేయడానికి మండల సర్వేయర్ రంగోలి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కర్రి నగేష్‌లు దరఖాస్తు దారుడు రవితేజ నుంచి రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు బొడ్డేపల్లి రవితేజకు లంచం ఇవ్వడం ఇష్టం లేక ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. విశాఖపట్నం ఎసిబి అధికారులు, అతని ఫిర్యాదును కేసుగా నమోదు చేశారు. మండల సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్‌లు ఆ లంచం డబ్బును పంజాబ్ హోటల్ జంక్షన్, మహాత్ కాలనీలో వున్న సచివాలయం వద్ద ఫిర్యాదుదారుడి నుంచి గురువారం తీసుకొంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఈ ఇద్దరినీ ఎసిబి ప్రత్యేక న్యాయస్థానంలో శుక్రవారం హాజరు పరచనున్నట్లు ఎసిబి అధికారులు తెలిపారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

ప్రజాశక్తి -మాడుగుల: మాడుగులలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందాడని ఎస్సై నారాయణరావు తెలిపారు. పోలీసుల కథనం మేరకు...బోయపాడు గ్రామం నుంచి వస్తున్న టాటా ఎసీ గూడ్స్ వ్యాన్ జయంత్ (7)ను వెనుక నుంచి ఢీ కొంది. దీంతో బాలుడుపై నుంచి వాహనం వెళ్లింది. ఆ బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మృతి చెందినట్టు నిర్ధారించారు. బాలుడు తండ్రి గుంపాన అచ్యుతరావు పిర్యాధు మేరకు కేసు నమోదు చేశారు. దసరా సెలవులకు వచ్చి, ఆడుకోవడానికి రోడ్డుకి వెళ్లిన జయంత్ మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

రేపు మండల సమావేశం

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం మండల సర్వ సభ్య సమావేశం శనివారం నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ జి.జయఉమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు హాజరుకావాలని కోరారు. మండల స్థాయి వివిధ శాఖల అధికారులు సంబంధిత వివరాలతో హాజరుకావాలని ఆదేశించారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం గండిగుండం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకరరావు మాట్లాడుతూ, నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకూ గాలికుంటు వ్యాధి నివారణ టీకా తప్పనిసరిగా వేయాలన్నారు. టీకా వలన పశువులు వ్యాధుల నుండి రక్షణ పొందడమే కాకుండా పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. పశువుల సంరక్షణ పద్ధతుల గురించి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ ఎం.చంద్రశేఖర్, ఏరియా వైద్యాధికారి డాక్టర్ అశ్విని, సిబ్బంది రఘురామ్, రైతులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కార్యాలయం సమీపంలో ఉన్న కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో గురువారం 10వ బ్యాచ్ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ తరగతులను ఫౌండేషన్ చైర్మన్ కె.శ్రీరామచంద్ర మూర్తి ప్రారంభించారు. 30 మంది విద్యార్థినిలు ఈ తరగతులకు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంటా నూకరాజు, సత్యసాయి సేవా సమితి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీబాసరలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక శ్రీ బాసర డిగ్రీ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ పూడి రమేష్ బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ సిహెచ్.సురేష్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్, ఎఒ కేశవ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి ఆనందపురం : ఆనందపురం సబ్‌స్టేషన్, 11కెవి పెద్ది పాలెం ఫీడర్‌లో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ మండల అప్పలనాయుడు తెలిపారు. పల్లిపేట, మచ్చవానిపాలెం, గోట్టిపల్లి, కుసులవాడ, రేగానిగూడెం, చిన్నయ్యపాలెం, రామినేని పేట తదితర ప్రాంతాల వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ముగిసిన ఆర్‌జిఎస్‌ఎ శిక్షణ

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఆర్‌జిఎస్‌ఎ కార్యాచరణ ప్రణాళిక-2025 సంబంధించి "సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ" అంశంపై రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణా విజయవంతంగా ముగిసింది. జిల్లా పంచాయతీ అధికారి ఎంవిఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో స్థానిక సంస్థల పాత్ర అత్యంత కీలకమని, సుస్థిర అభివృద్ధి దిశగా అందరూ కలసి ముందుకు సాగాలని సూచించారు. భీమునిపట్నం, ఆనందపురం, పద్మనాభం మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మజ్జి శారద ప్రియాంక, ఎంపిడిఒ వి.జానకి, డిప్యూటీ ఎంపిడిఒ బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎటిపి ఆపరేటర్ జీతాలు పెంచాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎటిపిలో పనిచేస్తున్న ఆపరేటర్ జీతాలు పెంచాలని కోరుతూ ఎపిఇపిడిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ చంద్రకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇపిడిసిఎల్ పరిధిలోని 5 జిల్లాల్లో గల ఎనీటైమ్ పేమెంట్ మెషిన్ వసూళ్ల సేవా సెంటర్లలో సుమారు 80 మంది సిబ్బంది 2007 సంవత్సరం నుండి నేటి వరకు అరకొర జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి నెలకు రూ.7000 మాత్రమే చెల్లిస్తున్నారని, అది కూడా రెండు నెలలకు ఒకసారి ఇస్తున్నారని వివరించారు. వీరికి ఇఎస్ఐ, పిఎఫ్ సకాలంలో కట్టడంలేదని తెలిపారు. గుత్తేదారు కాంట్రాక్టు లేబర్ నిబంధనలు అమలు జరపకుండా వీరితో 365 రోజులూ పనిచేయిస్తున్నారని, వారాంతపు సెలవు, సిక్ హాలిడేస్, ప్రసూతి సెలవులు కూడా ఇవ్వడం లేదని వివరించారు. జీతాలు ప్రతి నెలా మొదటి వారంలో ఇచ్చేలా, కనీస వేతనం అమలు జరిపేలా కాంట్రాక్టర్‌కు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సత్యనారాయణరావు, రాజేష్, సాయిలక్ష్మి, గాయత్రి, ప్రశాంతి, రాధ, తదితరులు పాల్గొన్నారు.

28న జర్నలిస్టుల దసరా సంబరాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన జర్నలిస్టుల దసరా సంబరాలు నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లుచేస్తున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ అధ్యక్షులు పి.నారాయణ తెలిపారు. అక్కయ్యపాలెం జంక్షన్‌లోని ఒక ప్రైవేటు హోటల్‌లో ఆయా యూనియన్ల కార్యవర్గ సభ్యుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు, నారాయణ మాట్లాడుతూ, ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా దసరా సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తామన్నారు. శ్రీ కన్య థియేటర్ వద్ద సింహా గ్రాండ్‌లో ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి అల్పాహారంతో ఈ కార్యక్రమాలు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, లక్కీ డిప్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జర్నలిస్టులకు మిఠాయిల పంపిణీ, విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు కుటుంబ సభ్యులతో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేత్ర పరిశోధనల్లో ప్రముఖ సంస్థగా ఎల్‌విపి

ప్రజాశక్తి - ఆరిలోవ : నేత్ర విజ్ఞాన పరిశోధనలో ప్రపంచంలోనే ప్రముఖ సంస్థగా ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ నిలిచి తన ప్రాముఖ్యతను మరో సారి రుజువు చేసుకుంది. స్టాన్‌ఫోర్డ్, ఎల్సెవియర్ యూనివర్సిటీలు సంయుక్తంగా ఇటీవల ప్రకటించిన టాప్ 2 పర్సంట్ సైంటిస్ట్స్ లిస్ట్ ప్రామాణిక సూచన (సైటేషన్) మెట్రిక్స్ ఆధారంగా వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావు భారతదేశంలో నేత్రవిజ్ఞాన (ఆప్తాల్మాజీ) రంగంలో జీవితకాల ర్యాంకింగ్స్‌లో రెండవ స్థానంలో ఉన్నట్లు ప్రకటించారు. అతని వృత్తి జీవితం పొడవునా ఉన్న పరిశోధన ప్రభావం, 2024లో వార్షిక ప్రదర్శన ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. 2025 ఏడాదికి 61 మంది భారతీయ నేత్ర వైద్యులు వార్షిక ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించగా, వారిలో 16 మంది ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాలకు చెందినవారే కావటం విశేషం. భారతదేశంలో అత్యంత ప్రముఖ నేత్రవైద్య రంగంలో జీవిత కాల ర్యాంకింగ్ పొందిన వారిలో ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ చెందిన డాక్టర్ గుళ్లపల్లి ఎన్.రావుతో పాటు డాక్టర్ సావిత్రి శర్మ, ప్రొఫెసర్ బాలసుబ్రమణియన్.డి, డాక్టర్ మహ్మద్ జావిద్ అలీ, డాక్టర్ ప్రశాంత్ గార్గ్, డాక్టర్ తారాప్రసాద్ దాస్, డాక్టర్ స్వాతి కలికి ఉన్నారు. ఇంకనూ భారతదేశం నుంచి నేత్ర వైద్య రంగంలో వార్షిక ర్యాంకింగ్ 2025లో ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య సంస్థకు చెందిన పరిశోధకులు నేత్ర వైద్య వార్షిక ర్యాంకింగ్‌లో స్థానం పొందారు. ఈ ప్రతిష్ఠాత్మకమైన గుర్తింపు భారతదేశంలోని మెరుగైన, ప్రపంచ స్థాయి పరిశోధనా ఫలితాలను సూచించడమే కాక ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ పరిశోధకులను అత్యంత ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలలో ఒకరిగా నిలిపింది.

కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : అదీప్‌రాజు

ప్రజాశక్తి-పెందుర్తి : కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి నాయకులు, కార్యకర్తలకు పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు పిలుపునిచ్చారు. రాంపురం కార్యాలయంలో సబ్బవరం మండల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. గ్రామ, మండల, అనుబంధ విభాగాల కమిటీలను త్వరితగతిన నియమించుకొని ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గండి రవికుమార్, కోతన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు, వనం అచ్చెంనాయుడు, పాలిశెట్టి సురేష్‌రాజ్, బలిరెడ్డి కనకరాజు, కర్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అదానీ సిమెంట్ అనుమతులు రద్దుచేయండి

పలుచోట్ల సిపిఎం ఆధ్వర్యాన పాదయాత్రలు

మల్కాపురం నుంచి ర్యాలీ చేస్తున్న నాయకులు

నిరసన తెలుపుతున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి -యంత్రాంగం

పెదగంట్యాడ మండలంలో అదాని సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతులు రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల గురువారం పాదయాత్రలు నిర్వహించారు.

గాజువాక : సిపిఎం స్టీల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పెదగంట్యాడ జంక్షన్ నుంచి నడుపూరు గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి పి.శ్రీనివాసరాజు మాట్లాడుతూ, పెదగంట్యాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు గంగవరం పోర్టు, మున్సిపల్ డంపింగ్ యార్డు, ఎన్‌టిపిసి కాలుష్యం వల్ల అనేక రకాల రోగాలతో బాధపడుతున్నారని, అది చాలదన్నట్లు ఇప్పుడు సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తే ఈ ప్రాంతం మొత్తం కాలుష్యం మయమవుతుందని, దీనిని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. సిపిఎం నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ, వచ్చే నెల 8న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని, దీనికి ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు యు.రామస్వామి, నమ్మి రమణ, డి.వెంకటరావు, కణితి అప్పలరాజు, కె.దీనబంధు, జి.శ్రీనివాసరావు, టివి.కృష్ణంరాజు, పి.నారాయణ పాల్గొన్నారు.

ములగాడ : సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మల్కాపురం నుంచి గాజువాక డిపో వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు మాట్లాడుతూ, గంగవరం పోర్టు నుండి వచ్చే నల్ల బుగ్గి, రసాయనలతో ప్రజలు రోగాల భారిన పడుతుంటే అది చాలదన్నట్లు అదాని సిమెంట్ కంపెనీకి అనుమతులు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. ప్రజల ప్రాణాలు పణంగా పెట్టొద్దని, తక్షణమే సిమెంట్ కంపెనీ అనుమతులు రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలంతా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో సిపిఎం నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, ఆర్.విమల, కె.పెంటారావు, వి.బాబూరావు, శ్రీనివాసరావు, సత్యారావు, కె.రమణ, కార్యకర్తలు ఆర్.దేవరాజు, కె.నూకరాజు, జి.నరేష్, ఏసుబాబు, గణేష్, ప్రేమ సమీన్, రామకృష్ణ, సురేష్, కిరణ్‌కుమార్, దుర్గారావు, నీలయ్య, ప్రజానాట్యమండలి కళాకారులు డి.రాము, వై.గంగాధర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యాన పెదగంట్యాడ, సిపిఎం, ఆధ్వర్యానవడ్లపూడిలో పాదయాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ స్టీల్ జోన్ కార్యదర్శి వై.శ్యామ్, సిపిఎం స్టీల్ జోన్ కార్యదర్శి పి.శ్రీనివాసరాజు మాట్లాడుతూ, అదాని గంగవరం పోర్టు నుండి వచ్చే కాలుష్యంతో ప్రజలు శ్వాసకోశ, గుండెజబ్బులు, కేన్సర్ తదితర రోగాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పుడు పెదగంట్యాడలో అదాని సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు అనుమతులిస్తే గాజువాక పరిసర ప్రాంతాల ప్రజానీకమంతా అనారోగ్యాలకు గురవుతారని, తక్షణమే ఈ చర్యలు విరమించుకోవాలని డిమాండ్‌చేశారు. లేకుంటే కలెక్టరేట్‌ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కె.మహేష్, సిపిఎం నాయకులు యు.రామస్వామి, కె.వీరస్వామి, విశ్వనాథం, జోగారావు, కె.సత్యనారాయణ, పిజికె.రాజు, రమేష్, పద్మ, ప్రసాద్, కె.రాజు, ఎస్.స్వామి, వై.దేముడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు

కూర్మన్నపాలెంలో...

సహకార రంగం ప్రాముఖ్యతపై అవగాహన

అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న రామకృష్ణంరాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : సహకార రంగం ప్రాముఖ్యతపై ది మహారాజా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఆధ్వర్యాన గురువారం బివికె.కళాశాలలో అవగాహనా సదస్సు నిర్వహించారు. బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన రామకృష్ణంరాజు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సులోనే పొదుపు అలవాటు పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆర్థికంగా స్థిరపడగలరని వివరించారు. సీనియర్ సిటిజన్స్‌కు ఇచ్చే అత్యధిక వడ్డీని ప్రత్యేకంగా యువతకి కల్పించే విధంగా యువ డిపాజిట్ స్కీమ్‌ను 2022వ సంవత్సరంలోనే మహారాజా బ్యాంకు ప్రారంభించిందని తెలిపారు.

జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి టి.ప్రవీణ మాట్లాడుతూ, కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల ప్రాధాన్యం, వాటి సేవలు, విద్యార్థులు పొందగలిగే లాభాలు, విద్యార్థులకు అనుకూలమైన డిపాజిట్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రత్నశేఖర్ మహారాజా బ్యాంకు అధికారులు ఎన్ఎన్.సత్యనారాయణ, ఎం.మురళీకృష్ణవర్మ, పిఎన్ఎల్. కిరణ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రీ మ్యాపింగ్‌పై సమీక్ష

ప్రజాశక్తి-సీతమ్మధార : లంకపల్లి బుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాలలో ఇండస్ట్రీ మ్యాపింగ్ స్థితిపై సమీక్ష నిర్వహించారు. విశాఖపట్నం సిటీ క్లస్టర్ ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) సమావేశం గురువారం కళాశాలలో ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో వివిధ విద్యాసంస్థల ఐఐసి సభ్యులు పాల్గొని ఇండస్ట్రీ మ్యాపింగ్ స్థితిపైనా, ఐఐసిలను చురుకుగా మార్చే మార్గాలపైనా చర్చించారు. పరిశ్రమ- విద్యాసంస్థల అనుబంధం ప్రాముఖ్యతను ప్రధాన అతిథి సెయిల్ సేల్స్ జనరల్ మేనేజర్ భార్గవి రొక్కల వివరించారు. ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ, మేధో సంపత్తి ప్రాధాన్యత, పరిశ్రమ ఆధారిత పరిశోధనపై సెల్వరాణి, భీమా రెడ్డి, సుధాకర్ పోతుకూచి, గీతా గౌరవ్ గోహిల్ విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి.దీపక్ చౌదరి, జి.మధుకుమార్, ఆనంద్ గోండేసే, జి.వంశీకృష్ణ పాల్గొన్నారు.

గొప్ప నాయకుడు ఎబి.బర్ధన్

ప్రజాశక్తి-మధురవాడ : సిపిఐ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎబి.బర్ధన్ (92) గొప్ప నిబద్ధత కలిగిన నాయకుడని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు అన్నారు. ఎబి.బర్ధన్ జయంతిని మధురవాడ సిపిఐ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ, బర్ధన్ గొప్ప రాజనీతి గల నాయకుడన్నారు. ఆయన ఆశయాలకు కమ్యూనిస్టులు కృషి చేసినప్పుడే నిజమైన నివాళులని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.సత్యనారాయణ, ఎమ్‌డి.బేగం, జి.వేళంగిణిరావు, బి కేశవయ్య, ఎస్‌కె.సల్మ, కె.జగ్గస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎబి.బర్ధన్ జయంతి కార్యక్రమం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగింది. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు క్షేత్రపాల్, ఎం.మన్మథరావు, కాసుల రెడ్డి, అర్జున్ పాల్గొన్నారు. బర్ధన్ సేవలను గుర్తుచేసుకున్నారు.

నేడు నీటి సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- గాజువాక : జివిఎంసి గాజువాక జోన్ పరిధిలోని పలు వార్డులకు శుక్రవారం మంచినీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. సుందరయ్యకాలనీలోని 10 ఎంజిడి మంచినీటి శుద్ధి కర్మాగారానికి వచ్చే పైప్ లైన్‌కు రైల్వే ట్రాక్ వద్ద మరమ్మత్తు పనుల కారణంగా నీటి సరఫరాను నిలుపుదలచేస్తున్నట్లు వివరించారు. దీంతో 70, 71, 72, 73, 74, 64, 65 వార్డులకు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటిని ఆయా వార్డులకు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు.

డిజైర్ సొసైటీ పిల్లలకు వితరణ

ప్రజాశక్తి -గాజువాక

గాజువాక చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు సేకరించిన నిత్యావసర సరుకులను శ్రీనగర్‌లో ఉన్న డిజైర్ సొసైటీ పిల్లలకు అందజేశారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు మొత్తం 200 కేజీల బియ్యం, 40 కేజీల కందిపప్పు, 500 బిస్కెట్ ప్యాకెట్లు సేకరించి అందజేశారు.

డిజైర్ సొసైటీ పిల్లలకు సరుకులు అందిస్తున్న విద్యార్థినులు

వాహన మిత్ర గడువు పెంచాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : వాహన మిత్ర గడువు పెంచి, డ్రైవర్లందరికీ రూ.15 వేలు ఇవ్వాలని ఎపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవింద్ డిమాండ్‌చేశారు.

రోడ్ల అధ్వానంపై సిపిఎం రాస్తారోకో

చోడవరం కొత్తూరు జంక్షన్‌లో రాస్తారోకో చేస్తున్న సిపిఎం నాయకులు, మహిళలు

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం నుండి అనకాపల్లి వెళ్లే రోడ్డుతో పాటు బిఎన్ రోడ్డు అధ్వానంపై సిపిఎం ఆధ్వర్యాన చోడవరం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తూరు జంక్షన్‌లో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ రెండు రోడ్లను పునర్నిర్మాణం చేయాలని, కూలిపోయిన బ్రిడ్జిలు వెంటనే నిర్మాణం చేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ చోడవరం-అనకాపల్లి, బియన్ రోడ్డు మార్గాల్లో ప్రయాణికులకు నరకయాతన చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ రోడ్లన్నీ గుంతలమయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని దుయ్యబట్టారు. మూడు జిల్లాలకు ప్రధాన రహదారిగా ఉన్న బిఎన్ రోడ్డులో విజయరామరాజుపేట వద్ద తాచేరు, వడ్డాది బ్రిడ్జిలు కూలిపోవడంతో బస్సులు, ఇతర వాహనాలు వేరే మార్గాల్లో వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. బ్రిడ్జిలు, కాజ్‌వేలు కూలిపోయి ఏళ్లు, నెలలు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారుల్లో చలనం లేకపోవడం దారుణమన్నారు. పూర్తిగా పాడైన రోడ్లో ప్రయాణాలు చేస్తున్న వాహనదారులు తరచూ ప్రమాదాలు గురై గాయాలు పాలవుతున్నారని పేర్కొన్నారు. సంక్రాంతి నాటికి రోడ్లన్నిటిని గుంతల పూడుస్తామని చెప్పిన పవన్ కళ్యాణ్ గారి మాటలు నీటి మూటలుగానే మిగిలాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌వి నాయుడు, గూడూరు వరలక్ష్మి, నాగిరెడ్డి సత్యనారాయణ, వెంకటలక్ష్మి, కృష్ణవేణి, దేవుడమ్మ, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నాబార్డు, ఆర్ఐడిఎఫ్ పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనకాపల్లి

నాబార్డు, ఆర్ఐడిఎఫ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్ అధికారులతో పిఆర్‌కి సంబంధించిన పనులపై గురువారం ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. పిఆర్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాల వారీగా నాబార్డు, పాట్ హెూల్స్, ఇతర గ్రాంట్స్‌పై సమీక్ష నిర్వహించారు. నాబార్డు ఆర్ఐడిఎఫ్‌కి సంబంధించి మిగిలిన పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగులో ఉన్న మిగిలిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ రెగ్యులర్, ప్రాజెక్ట్స్ పర్యవేక్షణ ఇంజనీర్లు ఆర్ఎస్ ప్రసాద్, జిఎస్ఎస్ ప్రసాద్, ఉప కార్యనిర్వాహక, సహాయ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉషోదయలో ఫ్లోరెన్స్ నైటింగేల్‌కు నివాళి

ప్రజాశక్తి-చోడవరం

స్థానిక ఉషోదయ జూనియర్ కాలేజ్‌లోని వొకేషనల్ విభాగం ఆధ్వర్యంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ ల్యాంప్ లైటింగ్ సెర్మనీ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి కళాశాల చైర్మన్ జె.రమణాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాంప్ లేడీగా ప్రసిద్ధి చెందిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జీవిత గాధ మానవ సేవకు ప్రతీక అని, ఆమె త్యాగం, నిబద్ధత, సేవాస్ఫూర్తి నర్సింగ్ వృత్తిని ప్రపంచవ్యాప్తంగా గౌరవనీయ స్థానానికి తీసుకువెళ్లాయని చెప్పారు. ఆమె ఆలోచనల ఆధారంగా విద్యార్థులు తమ జీవితాల్లో సేవా దృక్పథం పెంపొందించుకోవాలని సూచించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవా భావాన్ని ప్రతిబింబించే నాటికలు, స్కిట్లు విద్యార్థులు ప్రదర్శించారు. కార్ర్యమంలో ఉషోదయ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి శ్యాంజి, డీన్ ఎస్‌వి వాసు, ప్రిన్సిపాల్ విఎస్ఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపల్ వి.రమేష్ పాల్గొన్నారు.

సంగీత చరిత్రలో ఎస్‌పి.బాలుది చెరగని ముద్ర

ప్రజాశక్తి-అనకాపల్లి : సినీ సంగీత చరిత్రలో ఎస్పీ బాలసుబ్రమణ్యం చెరగని ముద్ర వేశారని సంగీత దర్శకుడు, కళ్యాణి అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు ఇంద్రగంటి లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. బాలసుబ్రహ్మణ్యం 5వ వర్ధంతి కార్యక్రమం గురువారం అనకాపల్లి ఉడ్ పేటలో కళ్యాణి అకాడమి ఆఫ్ ఆర్ట్స్‌లో నిర్వహించారు. బాలు చిత్రపటానికి ఇంద్రగంటి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1966లో మర్యాదరామన్న చిత్రం ద్వారా గాయకునిగా సినీ రంగప్రవేశం చేసి 2020 వరకు 50వేలుకు పైగా పాటలు పాడారని తెలిపారు. సంగీత దర్శకునిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా, నటునిగా, నిర్మాతగా అనేక శాఖలలో తనదైన ముద్రను వేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణి అకాడమి విద్యార్థులు ఆలపించిన బాలు మధుర గీతాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అకాడమి ప్రిన్సిపాల్ నడిగట్ల వెంకటలక్ష్మి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు

డిఐఇపిసి సమావేశంలో కలెక్టర్ విజయ కృష్ణన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి :జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సత్వరమే అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో గురువారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సహక కమిటీ (డీఐఈపీసీ) 16వ జిల్లా స్థాయి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పీకేపీ ప్రసాద్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం.నరసింహారావు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గత జులై 29న జరిగిన సమావేశం తరువాత నుంచి ఇప్పటి వరకు వివిధ శాఖల అనుమతి కోసం 1573 దరఖాస్తులు రాగా, వాటిలో 1462 దరఖాస్తులను ఆమోదించామని తెలిపారు. జిల్లాలో 12 పరిశ్రమలకు సంబంధించిన వివిధ రాయితీల కోసం 21 దరఖాస్తులు రాగా, రూ.7.46 కోట్ల విడుదలకు కమిటీ సమావేశంలో ఆమోదం తెలిపామన పేర్కొన్నారు. నక్కపల్లిలో నూతనంగా వరాహ పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నూతనంగా 46 భారీ, అతి భారీ పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు వివిధ దశల్లో వున్నాయని వీటి ద్వారా రూ.2,89,161.85 కోట్ల పెట్టుబడులు, 1,56,556 మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ముకుందరావు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ సెంతిల్ కుమార్, ఫ్యాప్ షియా జిల్లా సమన్వయకర్త వై సాంబశివరావు, జిల్లా కర్మాగారాల ఉప ముఖ్య ఇన్‌స్పెక్టర్ పరమేశ్వరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారి గోవిందరావు, విద్యుత్ శాఖ పర్యవేక్షణ ఇంజనీర్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ మన్మథరావు, జిల్లా అగ్నిమాపక అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

ఇళ్లు కోల్పోయిన వారికి 4 రెట్లు పరిహారం ఇవ్వాలి

నినాదాలు చేస్తున్న గంటా శ్రీరామ్, నిర్వాసితులు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం రాజుపాలెం రైల్వే ఫ్లై ఓవర్ పనుల్లో ఇళ్లు కోల్పోయన నిర్వాసితులకు నాలుగు రెట్లు పరిహారం చెల్లించాలని సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. కొత్తూరు నరసింగరావుపేటలో గురువారం నిర్వాసితులతో టెంట్ వేసి ఆందోళన చేశారు. అనంతరం స్థానిక ఆర్‌డిఒ ఆఫీసులో ఏవోకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ రాజుపాలెం సర్వే నెంబరు 61, 62లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూములు సేకరిస్తున్నారని, మార్కెట్ రేటు కంటే తక్కువగా ఇస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. గజాల్లో లెక్కించవలసిన భూమికి కూడా సెంట్లులో లెక్కించి నష్టపరిహారం నిమిత్తం ప్రతిపాదనలను రెవిన్యూ అధికారులు రైల్వే బోర్డుకు పంపించడం సరికాదన్నారు. ఈ తప్పిదం వల్ల నిర్వాసితులు నష్టపోతున్నారని, ఇప్పటికైనా సమగ్ర సర్వే చేసి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ప్రకారం ఒక గజం ఎనిమిది వేలు ఉందని, బయట మార్కెట్లో 25 వేల రూపాయలు అమ్మకాలు సాగుతున్నాయని, ఆ లెక్కన నాలుగు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు ప్రతిపాదనలు ప్రకారం గజానికి రూ.1300 నష్టపరిహారం మాత్రమే వస్తుందని, వాస్తవంగా బయట మార్కెట్ రేటు ప్రకారం ఈ ప్రాంతంలో గజం రూ.25 వేలు ఉందని చెప్పారు. కేంద్ర రైల్వే బోర్డు మెంబర్, స్థానిక ఎంపీ సీఎం రమేష్ బాధ్యత వహించి నిర్వాసితులకు తగు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు సిరసపల్లి సన్యాసిరావు, నిర్వాసితులు గ్రైపూరి భాస్కరరావు, మాజీ సర్పంచి కసిరెడ్డి సత్యనారాయణ, చేబోలు దుర్గాప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిఐటియు నేతలు, కార్మికులు

13 గంటల పని విధానం రద్దు చేయాలి

ప్రజాశక్తి-పరవాడ : 13 గంటల పని విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన గురువారం ఫార్మసిటీలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికుల సంక్షేమ తమ ధ్యేయమని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడుదారులకు కార్మికుల శ్రమను దోచిపెట్టేందుకు కార్మిక చట్టాలను మార్చడం దారుణమన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధాన చట్టాలను నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలోకి తొక్కి కార్మికులను మరింత దోపిడీ చేసే విధంగా చట్టాలను సవరించడం దుర్మార్గమన్నారు. మహిళలకు రాత్రి డ్యూటీలు రద్దు చేయాలని లేదంటే కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ప్రజా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి దేముడు, కే వెంకినాయుడు, పి అప్పారావు, ముత్యాలు, రాము నాయుడు, రాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పని గంటల పెంపు శ్రామికశక్తి దోపిడీనే..

అనకాపల్లి : పరిశ్రమలలో కార్మికుల పనిగంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాలను వ్యతిరేకిస్తున్నామని తక్షణమే దీన్ని ఉపసంహరించు కోవాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్ట చిన్ని యాదవ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ శ్రామికుల శ్రమను దోపిడీ చేసేందుకు పని గంటలు పెంచిందని మండిపడ్డారు.

10న రెడ్‌క్రాస్ సొసైటీ సాధారణ సమావేశం

ప్రజాశక్తి-అనకాపల్లి : భారత రెడ్ క్రాస్ సొసైటీ అనకాపల్లి జిల్లా శాఖ నూతన నిర్వహణ కమిటీ ఏర్పాటు నిమిత్తం అక్టోబరు 10వ తేదిన సాధారణ సమావేశం జరుగుతుందని అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. భారత రెడ్క్రాస్ సొసైటీ బ్రాంచ్ కమిటీ నియమావళి, 2017 నిబంధనలలోని నిబంధన 13 ప్రకారం, ప్రతి జిల్లాలో జిల్లా శాఖ నిర్వహణ కమిటీని మూడు సంవత్సరాల కాలపరిమితికి ఏర్పాటు చేయవలసినదిగా పేర్కొన్నారని, ప్రస్తుత అనకాపల్లి జిల్లా శాఖ నిర్వహణ కమిటీ పదవీకాలం జూన్ 9వ తేదీతో ముగిసిందని పేర్కొన్నారు. నూతన జిల్లా శాఖ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయుటకు తక్షణం అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర శాఖ కోరిందని తెలిపారు. అక్టోబర్ 10న మధ్యాహ్నం 3.00 గంటలకు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో సాధారణ సమావేశం జరుగుతుందని చెప్పారు. జిల్లాకు చెందిన భారత రెడ్క్రాస్ సొసైటీ సభ్యులందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

తాచేరు కాజ్‌వే వద్ద మరో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట తాచేరు కాజ్వే వద్ద వాగులో పడి మరో వ్యక్తి మృతి చెందాడు. వడ్డాదికి చెందిన కాళ్ల సుబ్బారావు అనే రైతు తాచేరు నది అవతల ఉన్న తన పొలంలోకి బుధవారం మధ్యాహ్నం బయలుదేరి వెళ్ళాడు. అప్పటి నుండి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు సుబ్బారావు ఆచూకీ కోసం ఆరా తీశారు. గురువారం తాచేరు కాలువ వద్ద గొట్టాల మధ్య ఇరుక్కుని సుబ్బారావు మృతదేహం లభ్యమైంది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఇప్పటికైనా కాజ్‌వేను పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

రాకపోకలు నిషేధం : ఎస్ఐ

వర్షాలకు కొట్టుకుపోయిన విజయరామరాజుపేట తాచేరు బ్రిడ్జి వద్ద రాకపోకలు పూర్తిగా నిషేధించామని బుచయ్యపేట ఎస్సై ఏ శ్రీనివాసరావు తెలిపారు. ఇరువైపులా బార్కెట్లు ఏర్పాటు చేస్తామన్నారు. బ్రిడ్జికి అవతల ఉన్న రైతులతో గురువారం సమావేశమయ్యారు. నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనవసరంగా నదిలోకి ఎవరు దిగవద్దని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు మూర్తి

గ్రామాల్లో 'విద్యార్థి మేలుకో'

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : విద్యార్థి మేలుకో పేరుతో దిబ్బడి జెడ్‌పి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఎవిఎన్ మూర్తి దసరా సెలవుల్లో కూడా దిబ్బడి, బుచ్చియ్యపేట, అయితంపూడి, నేతవాణిపాలెం, కందిపూడి, కెపి అగ్రహారం గ్రామాల్లోని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి విద్యార్థులకు ఆత్మ ప్రేరణ కలిగించారు. గురువారం 10వ తరగతి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహనా కల్గించారు. విద్యార్థి మేలుకో కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ఆరోగ్యం క్రమశిక్షణ, మంచి విజ్ఞానం, మంచి భవిష్యత్ కలగడానికి నిరంతరం మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సత్యారావు ప్రోత్సాహంతో విద్యా సంవత్సరం చివరి వరకు ఈ కార్యక్రమం కొనసాగిస్తామని గణితం ఉపాధ్యాయులు మూర్తి తెలిపారు.

బయో డిస్కో సెంటర్లను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : బయో డిస్కో సెంటర్లను బలోపేతం చేసి రైతులకు చేరువ చేయాలని నార్త్ కోస్టల్ రీజనల్ అధికారి కె.ప్రకాష్ అన్నారు. అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు సంబంధించిన 6వ బ్యాచ్ బిఆర్‌సి యజమానులకు డిపిఎం లచ్చన్న అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా ప్రకాష్ మాట్లాడుతూ రసాయనిక వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయానికి మధ్య సాగు ఖర్చు, దిగుబడుల వ్యత్యాసాన్ని రైతులకు వివరించి ఎక్కువ మందిని రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. ఆర్టీవో హేమ సుందర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విస్తరణలో బయో ఇన్పుట్ సెంటర్లు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు.

కెఎన్ఆర్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ మండలం పెదముషిడివాడ గ్రామంలో కరణం నర్సింగరావు (కెఎన్ఆర్) ప్రత్యేకంగా ఆఫీసును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదముషిడివాడ పంచాయతీ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు పార్టీలకు అతీతంగా ముందుకు వెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో బలిరెడ్డి అప్పారావు, బోండా రామునాయుడు, కోమటి వెంకట రమణ, బోండా అచ్చిబాబు, పిల్లా అప్పారావు, ఇసరపు నాగరాజు, పిల్లా తాతబ్బాయి, చెల్లూరు మాణిక్యం, డీఎన్ఎల్ నరసింహరావు, ఆర్సి అప్పారావు, ఒమ్మి అప్పారావు పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన ప్రగడ

ప్రజాశక్తి అచ్యుతాపురం : ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును అమరావతిలో గురువారం టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని ఇరువాడ గ్రామ పంచాయితీ పరిధి ఎస్సీ కాలనీకి చెందిన పట్నాన బంగారయ్య బ్రెయిన్ స్ట్రోక్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ గురువారం బంగారయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గండి రవికుమార్, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, కోటాన రాము, సర్పంచ్ బలిరెడ్డి కనకరాజు, మామిడి బంగారు నాయుడు, సాలపు రాము, మచ్చ కోటేశ్వరరావు, పట్నాన్న శంకర్, మామిడి అప్పారావు, మచ్చ అప్పారావు పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

ఊరు ఖాళీ చేయించే ప్రయత్నం అడ్డగింత

కృష్ణంపాలెం గ్రామస్తుల నిరసన

జెసిబిని అడ్డగించి అధికారులతో మాట్లాడుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-రాంబిల్లి : హైకోర్టులో కేసు నడుస్తూ ఉండగా మండలంలోని కృష్ణంపాలెం గ్రామాన్ని ఖాళీ చేయండని అధికారులు జెసిబిలతో రావడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జెసిబిని అడ్డుకొని నిరసన తెలిపారు. అధికారులతో వాగ్వివాడం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ భూములు, గ్రామాన్ని తీసుకొని నేటికీ 18 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ కాలనీ ఇవ్వలేదని, ఇస్తున్న ప్యాకేజీ ఇళ్ల కట్టుకోవడానికి సరిపోదని పేర్కొన్నారు. ప్యాకేజీ పెంచాలని, పంచదారల రెవెన్యూలో కేటాయించిన స్థలంలోనే ఆర్ అండ్ ఆర్ కాలనీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై అనేకసార్లు జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులకు తెలియజేశామని చెప్పారు. అయినా పరిష్కారం కాకపోవడంతో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించామని నిర్వాసితులు తెలిపారు. ఈ సమయంలో రైతులు బ్యాంకు ఖాతాలు తీసుకోకుండానే, అకౌంట్స్‌లో కొంతమందికి డబ్బులు జమ చేశారని, ఇప్పటికీ తమకు ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎక్కడ నిర్మిస్తారో స్పష్టత లేదని పేర్కొన్నారు. అటువంటిది ఉన్నఫలంగా యంత్రాలు తీసుకొచ్చి, మీరు ఖాళీ చేసి వెళ్లిపోండి అంటే తాము ఎక్కడ ఉండాలి, ఏం తిని బతకాలని ప్రశ్నించారు.

క్రెబ్స్ కంపెనీ లే ఆఫ్ ఎత్తివేయాలి

కంపెనీ వద్ద కార్మికుల ధర్నా

కంపెనీ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి-కశింకోట : కసింకోట మండలం కొత్తపల్లి వద్ద గల క్రెబ్స్ కంపెనీ వద్ద క్రెప్స్ స్టాఫ్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల క్రెబ్స్ యాజమాన్యంపై రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు నోటీసులు ఇచ్చి కంపెనీ మూసివేశారని, దీనివల్ల 350 కుటుంబాలు ఉపాధి కోల్పోయాయని, ఇది జరిగి ఐదు నెలల గడుస్తున్నా నేటికీ తెరిపించలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త కంపెనీలు, లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రచారం చేస్తూ, మరో వైపు ఉన్న కంపెనీలను మూసేసి 350 మంది ఉద్యోగాలను ఊడగొట్టిడం దారుణమన్నారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ యాజమాన్యం శుద్ధి చేయకుండా వ్యర్థాలను బయట వదిలేస్తుందని, దీనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లే ఆఫ్ ఎత్తివేయకపోవడంతో ఇచ్చే అరకొర జీతంలో సగం జీతాలు ఇవ్వడంతో కార్మికులు అర్థాకలితో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపి, ఎమ్మెల్యేలను కలిసి కంపెనీ తెరవడానికి చర్యలు తీసుకోవాలని కోరిన నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. తక్షణమే ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కంపెనీ తెరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఏవి. అప్పారావు, కార్యదర్శి బాబురావు, జి శ్రీనివాసరావు, ఓ అప్పారావు, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

పరిశుభ్రత కారణంగా పరిసరాల అందంగా ఉండడంతో పాటు ప్రజలకు ఆరోగ్యం సిద్ధిస్తునందని, అందువల్ల స్వచ్ఛత కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. అనకాపల్లి మండలం పిసినికాడ శ్మశానవాటికలో నిర్వహించిన స్వచ్ఛత హిసేవ - 2025లో భాగంగా ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్ స్వచ్ఛత కార్యక్రమంలో ఆమె పాల్గొని గ్రామస్తులతో కలిసి శ్రమదానం చేశారు. పరిసరాలు, కాలువలను శుభ్రం చేశారు. చోడవరం మెయిన్ రోడ్డు, పెద్ద చెరువుకు వెళ్లే కల్వర్టు కూరుకుపోవడంతో జెసిబితో దానిని శుభ్రం చేశారు. హార్డింగ్ రెస్టారెంట్ వద్ద చెత్తను తొలగించారు. అచ్చుతాపురం పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను సర్పంచ్ కె విమలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. నక్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో డి.సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు ఆధ్వర్యంలో స్వచ్ఛత హే సేవ నిర్వహించారు.

విశాఖ జిల్లాలో...

'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' కార్యక్రమం భాగంగా ఆనందపురం మండలం గంభీరంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారులను శుభ్రం చేశారు. పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వేములవలస జంక్షన్‌లో ఐటిబిపి 56వ బెటాలియన్ ఆధ్వర్యంలో పరిశుభ్రత నిర్వహించారు. పద్మనాభంలో సంత ప్రాంగణంలో శ్రమ దానం, మానవహారం, ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. జివిఎంసి 52వ వార్డు పరిధి మద్రిపాలెం ఉడా లే అవుట్ లోని గ్రీన్ బెల్ట్ వాకింగ్ ట్రాక్ పరిసరాలను శుభ్రం చేశారు. జివిఎంసి నాలుగో వార్డు రామాద్రి వద్ద, మూడో వార్డు పరిధి బీచ్ పార్కుల్లో పరిసరాలను శుభ్రపరిచారు. 94వ వార్డు గంగిరెడ్ల కాలనీలో ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. జివిఎంసి 11, 13 వార్డుల్లో టిడిపి నాయకులు పరిశరాలను శుభ్రపరిచారు.

నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు, మహిళలు

బొగ్గు లారీలను నిరోధించాలని నిరసన

ప్రజాశక్తి-పరవాడ : పరవాడలో బొగ్గు లారీల రాకపోకల వల్ల తీవ్ర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటిని నిరోదించాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యాన గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం జంక్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం, మండల అధ్యక్షురాలు మన్యాల బంగారమ్మ, సెక్రటరీ తుంపాల అన్నపూర్ణ మాట్లాడుతూ బొగ్గు లారీల నుంచి ఎగురుతున్న బొగ్గు ధూళి కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, ధూళి కాలుష్యంతో మలేరియా, క్యాన్సర్, కీళ్ల నొప్పులు, శ్వాసకోశ వ్యాధులు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఎమ్మార్వో ఆఫీస్‌కు వెళ్లే దారిలో లారీలు నిలిపివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లారీల్లో అధిక లోడ్ల వేయడం వల్ల ప్రమాదాలు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని బొగ్గు లారీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరోజిని, లక్ష్మీ, కనకమాలక్ష్మి, వరలక్ష్మి, పంతులమ్మ, రమణమ్మ, ఈశ్వరమ్మ, రోజా పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-దేవరాపల్లి : స్థానిక సబ్ స్టేషన్‌లో మెయింటినెన్స్ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీడీసీఎల్ ఏఈ కర్రి శంకరరావు గురువారం తెలిపారు. వర్షాకాలంలో ఉరుములు, మెరుపుల వల్ల కలిగే ఇబ్బందులు తొలగించి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. దీంతో సబ్ స్టేషన్ పరిధిలోని పెదనందిపల్లి, కాశీపురం, నాగయ్యపేట, చింతలపూడి, తామరబ, సీతంపేట, సోంపురం, చిన్న నందిపల్లి గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని పైడివాడ అగ్రహారం పంచాయతీలో పైడివాడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీటీసీ శీరం అప్పలరాజు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.7.50 లక్షలతో 140 మీటర్ల 10అడుగులు సిసి రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దాసరి రాము, దాసరి ప్రసాద్, సేనాపతి రాము, మోపాడ కుమార్, సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

పొంచివున్న ప్రమాదం

- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కప్పేసిన పిచ్చి మొక్కలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ప్రమాదం పొంచి ఉంది. రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలకు పిచ్చిమొక్కలు ఎగబాకి తీగలను పూర్తిగా కప్పేశాయి. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ దట్టంగా పిచ్చి మొక్కలు పెరిగాయి. దీనివలన షార్ట్ సర్క్యూట్ అయితే, అగ్ని ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా చిన్న స్పార్క్ జరిగినా పెద్ద ప్రమాదం తప్పదని భావిస్తున్నారు. ప్రమాదం అని తెలిసినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్థులు మండిపడుతున్నారు. తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన మొక్కలు తొలగించి, వైర్లు సేఫ్‌గా ఉంచేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే జరిగే అనర్థానికి విద్యుత్ శాఖే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కప్పేసిన పిచ్చి మొక్కలు

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

మాడుగులలో మాట్లాడుతున్న ఎంపిపి రాజారామ్

ప్రజాశక్తి-మాడుగుల:గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఎంపీపీ తాళ్లపు రెడ్డి వెంకట రాజారామ్ పిలుపు నిచ్చారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్జీఎస్ఏపీ కార్యాచరణ ప్రణాళికపై రెండో రోజు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో నివసించే 80 శాతం ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పంచాయతీల ప్రాధాన్య బాధ్యత అన్నారు. అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయాలు, అవసరాలను తెలుసుకుంటూ ముందుకు సాగాలన్నారు. తద్వారా స్థిరమైన గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో జి వి ఎస్ గోపాలరావు, అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ,పాల్గొన్నారు.

కె.కోటపాడు : రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై బుధ, గురువారాల్లో శిక్షణ కార్యక్రమం జరిగింది. తొలి రోజు బుధవారం కె.కోటపాడు ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇన్చార్జి ఎంపీడీఓ గురజాపు రమణి ఆధ్వర్యంలో జరిగిన రెండురోజుల శిక్షణ గురువారం ముగిసింది. కె.కోటపాడు, దేవరాపల్లి మండల ఎంపిపిలు రెడ్డి జగన్ మోహన్, చింతల బుల్లిలక్ష్మి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. రెండు మండలాలకు చెందిన సర్పంచులు, పంచాయతీల కార్యదర్శులు, మండల స్థాయి అధికార్లు, సచివాలయాల సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు.

నక్కపల్లి:సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనకు సర్పంచ్లు కృషి చేయాలని ఎంపీడీవో డి సీతారామరాజు తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో రెండవ రోజు గురువారం నక్కపల్లి, పాయకరావుపేట మండలాలకు చెందిన సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పేదరికం నిర్మూలన, పర్యావరణాన్ని రక్షించడానికి, సమానమైన, న్యాయమైన ప్రపంచాన్ని సృష్టించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆహార భద్రత, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, స్వచ్ఛమైన తాగునీరు అందించడం, పారిశుధ్య నిర్వహణ వంటి లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

పరిశీలిస్తున్న కలెక్టర్

పోలవరం కాలువ పనుల పరిశీలన

ప్రజాశక్తి -పాయకరావుపేట: పాయకరావుపేటలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులు, సిబ్బందికి పలు సూచనలు తెలిపారు. కాలువ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్ఎ మహేశ్వరరావు, ఆర్ఐ టి.త్రినాధ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టీకాలు వేస్తున్న సిబ్బంది

పెరటి కోళ్లకు టీకాలు

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలో రైతు సేవా కేంద్రాల పరిధిలో గురువారం కొక్కెర తెగుళ్లు రాకుండా పెరటి కోళ్ళ కు పశు వైద్య సిబ్బంది టీకాలు వేశారు. కోళ్లలో తెగుళ్ల లక్షణాలను గుర్తించడం, ఆరోగ్యం కాపాడటం ముఖ్యం అని అన్నారు. కోళ్ళు అలసటగా ఉండటం, ఆహారం తినకపోవడం, ఆకలి తగ్గిపోవడం లేదా ఆహారం పూర్తిగా మానేయడం, తెల్లగా లేదా ఎర్రగా ఉండటం (రక్త మలం),శ్వాసకోశ సమస్యలు ముక్కు నుండి జల ధార, కక్కులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,కో ళ్లలో మార్పులు గుడ్ల ఉత్పత్తి తగ్గిపోవడం, బరువు తగ్గడం వంటి వాటితో చనిపోవడం జరుగుతుందన్నారు.ఈ లక్షణాలు కనపడితే పశువైద్యుని సంప్రదించాలన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

'స్పేసెస్'లో ఉత్సాహంగా దసరా వేడుకలు

ప్రజాశక్తి-పాయకరావుపేట:స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో విజయదశమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. కోలాటం, బతుకమ్మ, దాండియా, భరతనాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన శ్రమదానం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా వాకర్స్ క్లబ్ సభ్యులు మునిసిపల్ కార్మికులతో కలిసి శ్రమదానం చేశారు. ఎన్టీఆర్ మిని స్టేడియం పరిసరాలు శుభ్రం చేశారు. గురువారం 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్లాస్టిక్ నిషేధానికి అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. మునిసిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, వాకర్స్ క్లబ్ సెక్రటరీ కామిరెడ్డి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కుప్పిలి స్వామి, సహాయ కార్యదర్శి శంకర్ రెడ్డి, నింజాస్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డును ఊడుస్తున్న పద్మావతి, క్లబ్ సభ్యులు

క్లాప్ మిత్రలకు ఘన సత్కారం

ప్రజాశక్తి-పాయకరావుపేట:మండలంలోని గుంటపల్లి గ్రామంలో గురువారం పంచాయతీ సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు ఆధ్వర్యంలో క్లాప్ మిత్రలను ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సునీత, వైస్ ప్రెసిడెంట్ కర్రెడ్ల దొరబాబు, జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు, కూటమి నాయకులు సుంకర సూరిబాబు, కక్కల శ్రీను, లింగంపల్లి రాంబాబు, గిలకంశెట్టి రాజారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ గర్లంక కృపారావు, వీఆర్పి నాగేశ్వరావు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న సర్పంచ్

తిరు వీధి సేవ నిర్వహిస్తున్న పండితులు

వైభవంగా వెంకన్న తిరువీధి సేవ

ప్రజాశక్తి- నక్కపల్లి:ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, కృష్ణమాచార్యులు శేషాచార్యులు, గోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంలో అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,భక్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైస్ చైర్మన్ విశ్వ

డిమాండ్ మేరకు వస్తువులు తయారు చేయాలి

ప్రజాశక్తి-కోటవురట్ల: మార్కెట్ డిమాండ్ను దృష్టిలో ఉంచుకొని హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు తయారు చేసుకోవాలని లేపాక్షి హేండి క్రాఫ్ట్ వైస్ చైర్మన్ ఎం విశ్వ సూచించారు. గురువారం కైలాస పట్నం గ్రామంలో చేతివృత్తుల పని వారి తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వస్తువు విలువ కాకుండా డిమాండ్ను దృష్టిలో ఉంచుకొని చేతి వృత్తి పనివారు తయారు చేయాలన్నారు.మండలంలో కైలాస పట్నంలో అంతర్జాతీయ గుర్తింపు కలిగిన లక్క బొమ్మలకు డిమాండ్ ఉన్నట్లు తెలిపారు. నాణ్యతతో పాటు ఆకర్షణీయమైన బొమ్మలు తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు లక్క బొమ్మ తయారీదారులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-రావికమతం:మండలంలోని రావికమతం పీహెచ్సీ పరిధిలో గర్నికం గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. పీహెచ్సీ వైద్యాధికారిణి నలిని పుష్ప పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి నలిని పుష్ప మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలందరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎప్పుడు ఎవరికి ఎటువంటి జబ్బులు వస్తున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్నికం సర్పంచ నూకరాజు, రావికమతం పిహెచ్సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -అనంతగిరి:మండలంలోని మారు మూల పెద్దకోట పంచాయతీ పరిధి పెదకోట నుండి జాలడ వరకు జరుగు రోడ్డు పనులకు ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియారి.దొన్నుదొర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దకోట నుండి జాలడ వరకు రోడ్డు నిర్మించేందుకు గాను రూ. 9 కోట్ల 55 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం జీనబాడు పంచాయతీ పరిధి పలు గ్రామాల్లో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

త్వరితగతిన వాటర్ ట్యాంకు పనులు చేయాలి

ప్రజాశక్తి-రావికమతం:మండలంలోని కవగుంట గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రక్షిత మంచినీటి పథకాన్ని ఎఈఈ భగవంతురావు గురువారం పరిశీలించారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా రక్షిత మంచినీటి పథకానికి 41 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో ఓహెచ్ఎస్ ట్యాంకు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి సూర్య కుమారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్లను అందజేస్తున్న మహాలక్ష్మినాయుడు

బాలికలకు సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి-రావికమతం: మేడివాడ హైస్కూల్ బాలికలకు వి.కె ఫ్యామిలీ ఫౌండేషన్ ప్రతినిధి కొల్లి ఈశ్వరరావు చేతుల గురువారం సైకిల్స్ పంపిణీ చేయడం జరిగిందని మేడివాడ హైస్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ, విజయనగరం జిల్లా రామభద్రపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లిదండ్రులు లేని మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గోపాసన సిరి శ్రీ, చంద్రానకుమారి, సీతా హేమ శ్రీజ, గంటా హేమశ్రీ విద్యార్థినులకు బాలికల విద్యను ప్రోత్సహించడలో భాగంగా సైకిల్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో వికె ఫ్యామిలీ ఫౌండేషన్ ప్రతినిధి కొల్లి ఈశ్వరరావుని సంప్రదించి పాఠశాలలో చదువుతున్న బాలికలకు సైకిళ్లకు దరఖాస్తు చేయగా నలుగురు బాలికలకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వి.కే ఫౌండేషన్ ప్రతినిధి కొల్లి ఈశ్వరరావుకు మహాలక్ష్మి నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న సాగదారులు

సర్వేపై సాగుదారుల వినతి

ప్రజాశక్తి-కోటవురట్ల: మాకవరపాలెం మండలంలో రాచపల్లి గ్రామంలో సర్వేనెంబర్7-37లో గల 400 ఎకరాల రెవెన్యూ భూమిని ఇటీవల రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తుండటం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఉప తహసిల్దార్ నూకరాజు కు రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. సదరు భూమిపై గ్రామస్తులతో అధికారులు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించినా సభను వాయిదా వేయడంతో రైతులంతా కలిసి తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ అధికారులు సర్వేను ఎందుకు నిర్వహిస్తున్నారని, సదరు భూమిపై తమకు పట్టాలు ఇచ్చేందుకా లేక కార్పొరేటు సంస్థలకు అప్పగించేందుకు అంటూ పలువురు ప్రశ్నించారు. సదరు భూమిపై పట్టాల కోసం ఏళ్ల తరబడి తిరిగి తిరిగి అలిసిపోయామని, దాదాపు 100 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ దానిపైనే ఆధారపడి జీవిస్తున్నామన్నారు. ఇటువంటి తరుణంలో సర్వే నిర్వహించడానికి గల కారణాలు తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, మాజీ కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ అడిగర్ల రాంబాబు సహా పలువురు రైతులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: పక్షవాతంతో బాధ పడుతున్న ఓ వ్యక్తి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశామని జనసేన నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ రాజన్న వీర సూర్యచంద్ర తెలిపారు. నాతవరం మండలం గొలుగొండపేట గ్రామానికి చెందిన అయినవరపు సూరిబాబు పక్షవాతంతో బాధ పడుతున్నాడు. ఈ మేరకు గురువారం ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను సూర్యచంద్ర తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, చింతకాయల బాలరాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల పోరాటం ఉధృతం

నినాదాలు చేస్తున్న నాయకులు, మత్స్యకారులు

▶▶ రోడ్డుపై బైఠాయింపు, వంటావార్పు

▶▶ బల్క్ డ్రగ్‌పై రోజంతా కొనసాగిన ఆందోళన

ప్రజాశక్తి-నక్కపల్లి: బల్క్ డ్రగ్‌పై మత్స్యకారులు భగ్గుమన్నారు. ఉప్పొంగిన కెరటంలా గ్రామమంతా తరలివచ్చి ఆందోళన ఉధృతం చేశారు. శాంతి యుతంగా ఆందోళన చేస్తుంటే పట్టించుకోలేదన్న ఆగ్రహంతో సముద్ర కెరటం కింద పడి లేచినట్లుగా గంగపుత్రులు పోలీసులను ఎదిరించి రోడ్డెక్కారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పట్టించుకోలేదని ఆగ్రహంతో బుధవారం రాత్రి నుండి గంగపుత్రులు ఆందోళన ఉధృతం చేశారు. గ్రామానికి ఆనుకుని బల్క్ డ్రగ్ పార్క్‌కు సంబంధించి ఎస్ ఆర్ ఆర్ కంపెనీ చేపడుతున్న పని ప్రదేశంలో మత్స్యకారులంతా బైఠాయించారు. జరుగుతున్న పనులను, వాహనాలను అడ్డగించారు. రాత్రంతా అక్కడే పడుకుని ఆందోళన చేపట్టారు. గురువారం కూడా అదే ప్రాంతంలో ఆందోళన కొనసాగించారు. వంటావార్పు చేపట్టారు. పూరి, కోణార్క్ ప్రాంతాలకు వలసలు వెళ్లిన మత్స్యకారులు తమ కుటుంబ సభ్యులతో గ్రామానికి తరలివచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, వైసిపి నేత వీసం రామకృష్ణ, జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు, సిపిఐ నేత రాజాన దొరబాబు, ఏపీ మత్స్య కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ పి నాగాంజనేయులు తదితర నాయకులు మత్స్యకారుల ఆందోళనకు సంఘీభావం తెలిపి, ఆందోళనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు మాట్లాడుతూ, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే హోం మంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీలో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు పూర్తిస్థాయిలో భూమిని సేకరించకుండానే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని ఇది చట్ట ఉల్లంఘనే అని అన్నారు. పోరాటం చేస్తే చాలాచోట్ల కంపెనీలు ఆగాయని, మత్స్యకారాలంతా ఐక్య పోరాటంతో బల్క్ డ్రగ్ ను తిప్పి కొట్టాలన్నారు.

వైసిపి నేత వీసం రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర హోంమంత్రి మత్స్యకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు మాట్లాడుతూ, బల్క్ డ్రగ్ ను నిలుపుదల చేయకపోతే, స్టీల్ ప్లాంట్ సేకరణ అడ్డుకుంటామని హెచ్చరించారు. సిపిఐ నేత రాజాన దొరబాబు, ఏపీ మత్స్య కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ పి నాగాంజనేయులు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, మత్స్యకార నాయకులు మైలపల్లి మహేష్ బాబు, పిక్కి తాతీలు, ఎరిపిల్లి నాగేష్, గోసల సోమేశ్వరరావు, బైరాగి రాజు, రాజశేఖర్, చోడిపిల్లి అప్పన్న, వైసిపి నాయకులు గంటా తిరుపతిరావు, గోవింద్ పాల్గొన్నారు.

హోంమంత్రి వీడియో సందేశం విడుదల

హోంమంత్రి అనిత వీడియో సందేశాన్ని నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు, నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ, తహసిల్దార్ నరసింహమూర్తి.. మత్స్యకారులకు వినిపించారు. మంత్రి వీడియో సందేశం..'.రాజయ్యపేట గ్రామస్తులు బల్క్ డ్రగ్ కు వ్యతిరేకంగా ధర్నా చేయడం తెలుసు. మీ అందరితో రెండు మూడు సమావేశాలు కూడా నిర్వహించడం జరిగింది. రాజయ్యపేట గ్రామానికి రావడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందువల్ల నేను మీ దగ్గరకు రాలేకపోయాను. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే నేను మీ గ్రామానికి వచ్చి మీ అందరితోనూ మాట్లాడుతాను. అందరూ ఒక కమిటీగా ఏర్పడి మీ తాలూకు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, దానికి అనుగుణంగా నడుచుకుందాం.. అని హోం మంత్రి అనిత వీడియో సందేహాన్ని పంపించారు'.

సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు అరెస్టు, ఆందోళనలు

యలమంచిలి స్టేషన్‌లో కోటేశ్వరరావు

ప్రజాశక్తి-యలమంచిలి : నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఏర్పాటు చేయనున్న బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నక్కపల్లి ప్రాంత పర్యటనకు వెళ్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావును యలమంచిలిలో గురువారం ఉదయం యలమంచిలి రూరల్ అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌లో నిర్బంధించారు. కోటేశ్వరరావు అక్రమ అరెస్టును సిపిఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పోలీసు స్టేషన్‌లో కోటేశ్వరరావును కలిసిన అనంతరం యలమంచిలిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దేముడునాయుడు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కోటేశ్వరరావుపై నిర్బంధం ప్రజాస్వామ్య హక్కుల్ని భంగపరచడమేనని పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు సిహెచ్ అప్పలరాజు, ధోని అప్పలరాజు, కోదండరావు, జానకి పాల్గొన్నారు.

అనకాపల్లి : సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావును యలమంచిలి పోలీసులు అరెస్టు చేయడంపై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనకాపల్లి ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆర్.శంకరరావు మాట్లాడుతూ కోటేశ్వరరావును వెంటనే బేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, నాయకులు గండి నాయనబాబు, కె.తేలయ్యబాబు, కె.ఈశ్వరరావు, పి.చలపతి, నూకఅప్పారావు, పి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : సిపిఎం నేత కోటేశ్వరరావును అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని సిపిఎం నాయకులు మండిపడ్డారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు, గూనూరు వరలక్ష్మి, మండల నాయకులు ఎస్‌వి నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ స్థానిక విలేకర్లతో మాట్లాడారు.

అచ్యుతాపురం : కోటేశ్వరరావును ఎలమంచిలిలో అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ మండల కన్వీనర్ ఆర్ రాము తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.

అనకాపల్లిలో ఆందోళన చేపడుతున్న నేతలు

ఆరోగ్య రంగంలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-యంత్రాంగం

మధురవాడ : ఆరోగ్య రంగంలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకం అని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి పేర్కొన్నారు. ప్రపంచ ఫార్మసిస్టల దినోత్సవ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఫార్మశీలో గురువారం జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఫార్మశీ నిపుణులు వైద్యులతో, ఆరోగ్య కార్యకర్తలతో కలసి ప్రజలకు విలువైన సేవలు అందించాలని సూచించారు. డాక్టర్ రెడ్డీస్ సంస్థ స్టెరైల్ ఆపరేషన్స్ విభాగాధిపతి నీలేష్ ఆర్‌పటేల్ మాట్లాడుతూ, కృత్రిమమేధ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఔషధ పరిశోధనలు, ఔషధాల తయారీ, క్లినికల్ నిర్ణయాలు తక్కువ సమయంలోనే పూర్తి అవుతున్నాయని తెలిపారు. గీతం స్కూల్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ, మానవాళి ప్రాణాలను రక్షించే ఔషధాల అభివృద్ధిలో, తయారీలో, ప్రజల వినియోగానికి అందించడంలో ఫార్మసిస్ట్ పాత్ర ముఖ్యమైనదన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. గీతం ఆసుపత్రి ఫార్మశీ మేనేజర్ ఆంజనేయ భూపతిని, స్కూల్ ఆఫ్ ఫార్మశీకి డాక్టర్ సాగర్ సుమన్ పాండాలను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ జి.సుహసిన్, డాక్టర్ ఆర్‌బి.నలంద పాల్గొన్నారు.

తగరపువలస : ఫార్మసీ రంగంలో అపారంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో గురువారం ప్రపంచ ఫార్మాసిస్ట్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోవిడ్‌లో ఫార్మాసిస్టులు పోషించిన పాత్రను కొనియాడారు. విశాఖ, ఎన్‌ఆర్‌డిసి డిప్యూటీ మేనేజర్ డాక్టర్ మంజీర పాత్రుని భవ్య మాట్లాడుతూ, మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందన్నారు. విజయనగరం డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఆర్.లలిత మాట్లాడుతూ, మందులను కొనేటప్పుడు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్పని సరి అన్నారు. గుండెకు సంబంధించిన సమస్యలను అపోలో ఆసుపత్రుల కార్డియాలజిస్ట్ దరిమిరెడ్డి అనురాధ వివరించారు. ఈ కార్యక్రమంలో చెన్నై హెడ్ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్, గ్లెనీగల్స్ మెడిసిటీకి చెందిన డాక్టర్ హరిహరన్ సుకుమారన్, బ్రహ్మకుమారీస్ పార్వతి, అవంతి విద్యా సంస్థల డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ పూర్ణ నాగశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ వి.ఉమాశంకర్ పాల్గొన్నారు. ముందుగా ఫార్మాసిస్ట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు
షష్టిపూర్తి శుభాకాంక్షలు

అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.

మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు

మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు,
బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా?
అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు,
ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని
ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు

మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ : 9490099125
మధురవాడ : 8008596645
గాజువాక : 9849392359
అనకాపల్లి : 8008736188
చోడవరం : 9490099141
నర్సీపట్నం : 9440280411
పాడేరు : 9490099142
రంపచోడవరం : 9440165617
పూర్ణమార్కెట్ : 9490099676
జగదాంబ : 9490099434
జివియంసి : 9490099483
ద్వారకానగర్ : 9490099672
కంచరపాలెం : 9490099135
మాదవధార : 9490099675